నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

మంగళవారం 11 ఫిబ్రవరి 2025 4 పేజీలు





# ఎమ్మెల్సీ కోలాహాలం..!

- ప్రధాన పార్టీలకు సవాల్
- ఢిల్లీ ఎన్నికలతో తెలంగాణలో తీర్పుపై ఆసక్తి

**సూర్య కామారెడ్డి ప్రతినిధి,**

ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, మెదక్, నిజామాబాదు పట్టభద్రుల ఎమ్మెల్సీ కోలాహాలం మొదలైంది. ఈ నెల 27న ఎన్నికలు జరగనున్నాయి. ఉమ్మడి నాలుగు జిల్లాల గ్రాడ్యుయేట్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. అయితే రోజు రోజుకు ఎమ్మెల్సీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో ఎన్నికల కోలాహాలం నెలకొంది. మొన్నటి వరకు ఎవరికి వారు స్వతంత్రగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. కాగా ఈ సారి ఇండిపెండెంట్ అభ్యర్థులుగా ఉన్నత ఉద్యోగాలు వదిలి పోటీ చేస్తున్నారు. గత ఆరు నెలల నుంచే కసరత్తును ప్రారంభించి గ్రాడ్యుయేట్లను కలుస్తూ ముమ్మర ప్రచారం నిర్వహించారు. కాగా ఆయా పార్టీలు అభ్యర్థులను ఖరారు చేసింది. 2లో

## పట్టభద్రుల అభ్యున్నతే
# కాంగ్రెస్ ఎజెండా

### - పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

**సూర్య కామారెడ్డి**

మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి నామినేషన్ దాఖలు చేసిన నరేందర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ .ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. మంత్రులు పొన్నం ప్రభాకర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు. ఉత్తంకుమార్ రెడ్డి,కొండ సురేఖ, సీతక్క, జూపల్లి కృష్ణారావు, జీవన్ రెడ్డి,ఆది శ్రీనివాస్. లక్ష్మణ్, ఉమ్మడి నిజామాబాద్ ఆదిలాబాద్ మెదక్ కరీంనగర్ జిల్లాల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ



అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ గారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధి ధ్యేయంగా ఉద్యోగ కల్పనే (మిగతా 2లో)






## గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు
# సన్నద్ధం కావాలి

### - రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారుల శిక్షణ తరగతుల్లో కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించే ందుకు అన్ని విధాలుగా సన్నద్ధం కావాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. నిజామాబాద్, ఆర్మూర్ డివిజన్ల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు జిల్లా కేంద్రంలోని న్యూ అంబేడ్కర్ భవన్లో, బోధన్ డివిజన్ ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో సోమవారం వేర్వేరుగా మొదటి దశ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తుగానే అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకోవాలని సూచించారు. నియమ, నిబంధనలపై పూర్తి అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎలాంటి వివాదాలు, తప్పిదాలకు (మిగతా 2లో)



# ఎమ్మెల్సీ కోలాహలం...!




**సూర్య కామారెడ్డి ప్రతినిధి,**

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డిని ఖరారు చేసింది. అలాగే బీజేపీ సైతం అభ్యర్థిని ఖరారు చేసింది. అయితే బీఆర్ఎస్ నాయకునిగా అభ్యర్థి ని ప్రకటించకపోయినా  కరీంనగర్ మాజీ మేయర్ రవీందర్ సింగ్ ఎమ్మెల్సీ స్థానం కోసం ముమ్మర ప్రయత్నం చేశారు. ఆయన సైతం ఆయా జిల్లాలో పర్యటించారు. ఎన్నికలలో నామినేషన్ సైతం దాఖలు చేశారు. అయితే రవీందర్ సింగ్ ను బీఆర్ఎస్ అధికారికంగా అభ్యర్థి గా ప్రకటించలేదు. ఎమ్మెల్సీ ఎన్నికలపై ఎటువంటి కార్యచరణ ప్రకటించడం లేదు.

**- ప్రధాన పార్టీలకు సవాల్...!**

కాంగ్రెస్, బీజేపీతో పాటు ప్రధాన రాజకీయ పార్టీలకు ఈ ఎమ్మెల్సీ ఎన్నిక సవాల్ గా మారింది. ఎన్నడూ లేని విధంగా ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో అభ్యర్థులు పోటీ పడుతున్నారు. తమ తమ ఉద్యోగాలకు రాజీనామాలు చేసి ఎన్నికల రణరంగంలోకి దిగారు. అందులో భాగంగా గ్రూపు -1 కేడర్ లో డీఎస్పీగా ఉద్యోగం చేసిన గంగాదర్ ఉద్యోగానికి రాజీనామా చేసి బరిలోకి దిగారు. అలాగే అసిస్టెంట్ ప్రొఫెసర్గా ఉన్న ప్రసన్న హరికృష్ణ సైతం  ఎన్నికల బరిలో నిలబడుతుండడంతో ఆయన ముమ్మర ప్రచారాన్ని నిర్వహించారు. అయితే కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించినా ఆయన దక్కలేదు. ఇలా కాకుండా మరెంతో మంది విద్యావంతులు ఈ సారి ఎన్నికల బరిలో నిలబడడానికి సిద్ధమయ్యారు. కాగా నామినేషన్ల గడువు ఉండడం.. చివరి వరకు మరెంత మంది బరిలో నిలుస్తారో తేలనుంది.

**- డిల్లీ ఎన్నికలతో పెరిగిన ఆసక్తి...**

డిల్లీలో జరిగిన ఎన్నికలలో అనూహ్యంగా బీజేపీ అధికారంలోకి వచ్చింది. అయితే ఓట్ల లెక్కింపులో  స్పష్టమైన మెజారిటీ రావడంతో ఆ పార్టీ అధికారం ఏర్పాటు చేయనుంది. అయితే ఆ గెలుపు ప్రభావం సైతం ఎమ్మెల్సీ ఎన్నికపై ఉండనుందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. హెరాహోరీగా పోటీలో చివరి వరకు ఎవరికి గెలుపు కలిసి వస్తుందో చెప్పలేకుండా ఈ సారి ఎమ్మెల్సీ ఎన్నికలు ఉత్కంఠంగా మారుతున్నాయి. ఒకవేళ భారీగా నిరుద్యోగ విద్యావంతులు బరిలో ఉంటే ఓట్ల చీలిక భారీగా జరిగే అవకాశం ఉంది. అయితే ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కులగణన, ఎస్సీ వర్గీకరణ కోసం అసెంబ్లీ, మండలిలో బిల్లు ప్రవేశపెట్టారు. అయితే ఈ అంశాలను తమకు అనుకూలంగా మలుచుకోవాలని కాంగ్రెస్ యోచిస్తుంది. అయితే పూర్తి స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లే లోపే అదే పార్టీలో ఉన్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీ గణనపై చేసిన వ్యాఖ్యలు, ఓ వర్గాన్ని కించపరిచే విధంగా చేసిన వ్యాఖ్యల వల్ల కొంత డ్యామేజ్ జరిగే అవకాశం ఉంది. కాగా ఇటువంటి వ్యతిరేకతను... అనుకూలంగా మలుచుకుంటూ మోడీ నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి బీజేపీ ఆచితూచిగా వ్యవహరిస్తుంది. పార్టీ క్యాడర్ లో ఏ మాత్రం వ్యతిరేకత రాకుండా బలోపేతం చేసుకుంటూ వస్తుంది. అందులో భాగంగా బీజేపీ ఇటీవల అన్ని జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమించింది. ఈ ఉత్సాహం సైతం బీజేపీలో కన్పిస్తుంది. ఏ చిన్న అవకాశం ఉన్నా బలోపేతం కోసం బీజేపీ చూస్తుంది.  ఇటువంటి అనేక పరిణామాలు ఓ రకంగా ఉంటే ఈ సారి ఉన్నతమైన విద్యావంతులు తమ ప్రభుత్వ కొలువులను వదులుకొని బరిలోకి దిగుతున్నారు. కాగా ఇటువంటి సామాజిక కోణంలోనూ విద్యావంతులు ఆలోచించే అవకాశం ఉంది. దీంతో పోటీ చేస్తున్న అభ్యర్థుల సంఖ్య పెరగడం... ప్రధాన పార్టీల ఓటు బ్యాంకు రాజకీయాల నడుమ చదువుకున్న విద్యావంతులు ఈ సారి ఎవరికి జై కొట్టనున్నారో మరికొన్ని రోజుల్లో తేలనుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఈ ఎమ్మెల్సీ ఎన్నిక పెద్ద సవాల్ గా మారిందని చెప్పవచ్చు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధం కావాలి

(మొదటి పేజి తరువాయి)

తావులేకుండా నిబంధలను తు.చ తప్పకుండా పాటిస్తూ ఎన్నికల విధులను జాగ్రత్తగా నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో రిటర్నింగ్ అధికారులు క్రియాశీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ ప్రకటనను అనుసరిస్తూ ఆర్.ఓలు నోటిఫికేషన్ జారీ చేసి, ఆ రోజు నుండే సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాల ఎన్నిక కోసం నామినేషన్లు స్వీకరించాల్సి ఉంటుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు అనువుగా ఉండే గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ముందుగానే ఎంపిక చేసుకుని, నోటిఫికేషన్ లో స్పష్టంగా వివరాలను పొందుపర్చాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. సమయ పాలనను పక్కాగా పాటిస్తూ, నామినేషన్ల స్వీకరణ కేంద్రం గదిలో తప్పనిసరిగా గోడ గడియారం అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చే అభ్యర్థులతో పాటు వారి ప్రతిపాదకులు స్థానికులేనా అన్నది ఓటరు జాబితా ఆధారంగా నిర్ధారణ చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా నామినేషన్ల ఉపసంహరణ కోసం అభ్యర్థులు కాకుండా, వారి తరపున ప్రతిపాదకులు వచ్చిన సమయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే ఉపసంహరణకు అనుమతించాలని కలెక్టర్ సూచించారు. బ్యాలెట్ పేపర్ లో అభ్యర్థుల పేర్లను అక్షర క్రమం ఆధారంగా వరుసగా ముద్రించాల్సి ఉంటుందని, ఓటరు జాబితాలోని పేరును అక్షరక్రమం కోసం పరిగణలోకి తీసుకుంటే ఇబ్బందులు తలెత్తేందుకు ఆస్కారం ఉండదని తెలిపారు. అభ్యర్థులు ఎన్ని సెట్ల నామినేషన్లు సమర్పిస్తే, అన్ని నామినేషన్ల దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించాలని, వాటిలో ఎన్ని ఆమోదించబడ్డాయి, ఎన్ని తిరస్కరణకు గురయ్యాయి, అందుకు గల కారణాలు ఏమిటీ అనే అంశాలను వెల్లడించాల్సి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ జారీ చేసిన నాటి నుండి ప్రతి రోజు త్వరితగతిన డైలీ రిపోర్టును పంపించాలని, సంబంధిత వెబ్ సైట్లో అభ్యర్థుల నామినేషన్ పత్రాలను స్కాన్ చేసి అప్లోడ్ చేయాలని సూచించారు. నామినేషన్ల స్వీకరణ చివరి సమయంలో, విత్ డ్రా సమయాల్లో వీడియో చిత్రీకరణ చేయిస్తే, తగిన ఆధారాలుగా ఉపయోగపడతాయని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా పక్కాగా జరిగితే, పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియలు సజావుగా జరిగేందుకు అవకాశం ఉంటుంద న్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలకు కలెక్టర్ మార్గనిర్దేశం చేశారు. ఈ శిక్షణ తరగతుల్లో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్, డీ.ఎల్.పీ.ఓలు, ఆర్.ఓలు, సహాయ ఆర్.ఓలు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ నిజాయితితో విధులు నిర్వర్తించి వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలి

**- కొత్తగా వచ్చిన కానిస్టేబుల్‌కు రెండు రోజులపాటు సీనియర్ అధికారులతో శిక్షణ - జిల్లా ఎస్పీ సింధు శర్మ**

**సూర్య కామారెడ్డి**






పోలీసులు విధి నిర్వహణలో అంకిత భావంతో పని చెయ్యాలని, పోలిసు డ్యూటీ లో ఎదురయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కోని ప్రజలకు సేవలు అందించాలని వృత్తిపరమైన జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని, బాధతో పోలీసు స్టేష న్‌కు వచ్చే వారికి భరోసా ఇచ్చేలా విధి నిర్వహణ ఉండాలని  కామారెడ్డి జిల్లా ఎస్పీ  సింధు శర్మ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో నూతనంగా వచ్చిన పోలీస్ సివిల్ కానిస్టేబుల్ లకు  జిల్లా పోలీస్ కార్యాలయంలో రెండు రోజులపాటు శిక్షణ ఇవ్వడం జరిగింది శిక్షణ ముఖ్య ఉద్దేశం ఏమిటంటే కొత్తగా వచ్చిన కానిస్టేబుల్ లో పోలీస్ స్టేషన్లో విధులు ఎలా నిర్వర్తించాలి, ప్రజలతో ఎలా మెలగాలి, బందోబస్తు డ్యూటీ కి వెళ్ళినప్పుడు డ్యూటీ ఎలా చేయాలి, ట్రబుల్ మాంగర్లతోటి  మరియు ప్రజలతో ఏ విధంగా నడుచుకోవాలి అనే విషయాలపై సీనియర్ అధికారులతో అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో %ఇుూ% బాన్స్వాడ ,%ఇుూ% ఎల్లారెడ్డి, కామారెడ్డి ,సిఐలు చంద్రశేఖర్ తిరుపతయ్య నరేష్ రామన్ మరియు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టభద్రుల అభ్యున్నతే కాంగ్రెస్ ఎజెండా

(మొదటి పేజి తరువాయి)

లక్ష్యంగా పట్టభద్రుల అభ్యున్నతి అజెండాగా ముందుకు సాగుతాం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే జిల్లాల్లో 42 అసెంబ్లీ నియోజక వర్గాలు, 6 పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. మొత్తం 3.41 లక్షల గ్రాడ్యుయేట్ ఓట్లు ఉన్నాయి గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉండగానే కాంగ్రెస్ పార్టీ ఈ ఎమ్మెల్సీ స్థానాన్ని  కైవసం చేసుకుంది . కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాం. ఉద్యోగస్తులకు ప్రతినెలా ఒకటో తారీఖున జీతాలు చెల్లిస్తున్నాం ప్రతి పథకం పేద ప్రజల కోసం ఉపయోగపడే విధంగా కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుంది పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి ఎన్నికల్లో నరేందర్ రెడ్డిని  మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పంచాయతీ ఎన్నికలకు రంగం సిద్ధం అధికారులను సమాయాత్తం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి**




స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు.జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగావ్న్ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో గ్రామపంచాయతీ ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల నిర్వహణకు రెండు దఫాలుగా నిర్వహించాలని అధికారులను సమయత్వం చేస్తూ తగు సూచనలు సలహాలు చేశారు ఎన్నికల నిర్వహణ కోసం సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా రిటర్నింగ్ అధికారుల ఫేస్ 1 నియమాకం జరిగినందున ప్రత్యేక శిక్షణ తరగతుల నిర్వహణ లో భాగంగా సోమవారం రోజున కామారెడ్డి డివిజన్ 11వ తేదీన బాన్సువాడ ఎల్లారెడ్డి డివిజనల్ రిటర్నింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. పేజ్ 2 నువ్వు భాగంగా ఉత్తర్వులు ఇచ్చినందున డివిజన్ స్థాయిలో శిక్షణ కార్యక్రమం ఈనెల 12న ఏర్పాట్లపై సమీక్షించారు. ఫెజ్ 3 లో మండల స్థాయి 14 15 తేదీలలో ప్రొసైటింగ్ అధికారుల పోలింగ్ అధికారుల నియామకం గురించి మొదటి ర్యాండమేషన్ చేసి వారి ఎన్నికల డ్యూటీని కేటాయించడం గురించి చీఫ్ ప్లానింగ్ అధికారి వాళ్ళు సూచనలు సలహాలు చేశారు. అనంతరం బ్యాలెట్ బాక్సులు ఓటర్ల సంఖ్య విధంగా చిన్న మీడియం మరియు బిగ్ మరమ్మత్తులు చేయించడం గురించి ఆదేశాలు జారీ చేశారు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు గ్రామపంచాయతీ బాబుల్ గావ్ మండలం పెద్దగూడెం పోలింగ్ స్టేషన్లో జాబితా ప్రచురణకై సోమవారం రోజున రాజకీయ పార్టీ నాయకులతో జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. వారికి మంగళవారం రోజున మండల స్థాయి రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయాలని పోలింగ్ స్టేషన్లో పై ఏవైనా అభ్యంతరాలు ఉన్నాయెడల ఈనెల 12 లోపు తెలుపవలసిందిగా వారిని కోరాలని అన్నారు ఈ నెల 13వ తారీఖున జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆమోదం పొంది పోలింగ్ స్టేషన్లో యొక్క చివరి జాబితాను ఈ నెల 14న ప్రకటించే విషయమే అందరికీ రాజకీయ నాయకులకు తెలుపాలని ఇలా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వి.విక్టర్ సీఈవో సురేందర్ రెడ్డి డిపిఓ శ్రీనివాసరావు డి ఆర్ డి ఓ సురేందర్ డిఇఓ రాజు సిపిఓ శ్రీనివాసరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోచారంకు శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**సూర్య కామారెడ్డి**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు  పోచారం శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి మాట్లాడుతూ పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన సేవలు ఎనలేని పని ప్రజలకు ఎంతో సేవ చేశారని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు బాన్సువాడ కాంగ్రెస్ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధన్యవాదాలు తెలిపిన పోచారం శ్రీనివాస్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో ఎగిరిన కాషాయం గల్లీలో ఎగిరేవరకు విశ్రామించవద్దు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సి ఎన్నికల వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాదు, మెదక్ పట్టభద్రుల, టీచర్ ఎమ్మెల్సి ఎన్నికలు కార్యకర్తలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలన్నారు ఢిల్లీలో ఎగిన కాషాయ జెండా గల్లీలో ఎగిరేవరకు ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా పని చేయాలనీ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం నిరుద్యోగులను నిండా ముంచాయని అన్నారు. గత ప్రభుత్వం లక్ష ఉద్యోగాలు ఇస్తాం అంటే కాంగ్రె స్ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని ఒక్క నోటిఫికేషన్ కొత్తగా వేసిన దాఖలాలు లేవు అన్నారు. గత ప్రభుత్వం 3 వేల నిరుద్యోగ భృతి అంటే కాంగ్రెస్ 4 వేలు ఇస్తామని నిరుద్యోగులను మోసం చేశాయన్నారు. హైదరాబాద్ యూత్ డిక్లరేషన్‌లో ఏ ఒక్క హామీ నెరవేర్చడంలో కాంగ్రెస్ విఫలం అయిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పై ప్రశ్నిస్తే కాంగ్రెస్ కేసులు పెడుతుందని మండిపడ్డారు 317 జీవో, ప్రమోషన్, రిటైర్మెంట్ బెనిఫిట్స్ విషయంలో ఉద్యోగులు నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్టు లేదన్నారు. ప్రశ్నించే గొంతుకలైన పట్టభద్రుల ఎమ్మెల్సి అభ్యర్థి అంజి రెడ్డిని, టీచర్ ఎమ్మెల్సి అభ్యర్థి మల్కా కొమురయ్యను భారీ మెజారిటీతో గెలిపించె దిశగా కార్యకర్తలు పని చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కుల చారి గారు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ, ఇందూరు బిజెపి ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జ్ కొండా ఆశన్న గారు, అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్ గారు, మండల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

# వేసవిలో రాగి జావా త్రాగండి - ఆరోగ్యాంగా ఉండండి

**సూర్య - మోపాల్**

ఆరోగ్య ప్రయోజనాల కోసం ప్రత్యామ్నాయంగా రాగి జావా ప్రజధారణ పొందింది. ఈ రాగి జావా గొప్ప రుచిని, శక్తి వంత మైన యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలతో మీలితం చేస్తుంది. ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. అందుకే రాగి జావా త్రాగితే ఆరోగ్యం తో పాటు వడ దెబ్బ తగలకుండా కాపాడుతుంది. రాగి జవాలో యాంటీ ఆక్సిడెంట్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో ఫ్రీ రాడికాల్స్‌ను ఎదురుకోవడంలో సహాయ పడుతాయి ఫ్రీ రాడికాల్స్ అనేవి అస్థిర అణువులు ఇవి కానాలకు నష్టం కలిగిస్తాయి. అంతే కాకుండా క్యాన్సర్, గుండె జబ్బులు, వృద్యాప్యంతో వివిధ రకాల ఆరోగ్య సమస్యలకు దోహదం చేస్తాయి. రాగి జావాను క్రమంగా తీసుకోవడం ద్వారా మీ కణాలను దెబ్బ తినకుండా రక్షించుకోవచ్చు దీర్ఘ కాలిక వ్యాధులు వచ్చే ప్రమాదాన్ని తగించవచ్చు వాపు అనేది గాయం కలిగినప్పుడు శరీరం యెక్క సహజ ప్రతి స్పంద న, దీర్ఘ కాలిక వాపు అర్థ రైటిస్, డేయోబేటిక్ గుండె జబ్బులు వంటి అనేక ఆరోగ్య సమస్య లను కాపాడుతుంది రాగి జవాలో యాంటీ ఇన్ఫమెటరీ లక్షణాలు వున్నాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడానికి, ఆరోగ్యాన్ని పొత్సహిం చడానికి



ఎంతగానో సహాయ పడుతాయి. రాగి జవాలో కేఫిన్ కాంటెంట్ జ్ఞాపకం శక్తి ద్రుష్టి మానసిక స్థితి మెరుగుపరుస్తుంది. ఏకగ్రత పెంచుతుంది. ఇది అల్జ్ మార్, న్యూరో డేజాన రేటివ్ వ్యాధులు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రోగని రోధక పని తీరులో కీలక పాత్ర పోసిస్తుంది. అంటు వ్యాదుల నుండి, అనారోగ్యల నుండి మీ రక్షణకు బలోపేతం చేయడానికి ఉపయోగపడు తుంది. రాగి యాంటీ మైక్రో బయల్ లక్షణాలు కలిగి ఉంటుంది. హానికరమైన బ్యాక్తిరియా వైరస్ తో పోరాడుతుంది రోగ నిరోధక శక్తి ని పెంచు తుంది. నిత్యం త్రాగడానికి ప్రజలు ఆసక్తి చూపుతారు. రాగి జావతో ఎన్ను ప్రయోజనాలు వున్నాయి.

## చదువుపై విరక్తి చెంది యువకుడి ఆత్మహత్య

**సూర్య-నవీపేట్**



చదువుపై ఆసక్తి లేని ఓ విద్యార్థి పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని అబ్బాపూర్(బి) గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్సై వినయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అబ్బాపూర్ (బి) గ్రామానికి చెందిన అభిషేక్ (17) ఇంటర్ మొదటి సంవత్సరంలో ఫెయిల్ అవ్వగా మళ్లీ అదే మొదటి సంవత్సరంలోనే చదవమని అతని తండ్రి కల్లెం సాయిలు చదివించగా చదువుపై ఆసక్తి లేని కుమారుడు జనవరి 27వ తేదీ ఉదయం గుర్తుతెలియని పురుగుల మందు సేవించ అరుస్తూ వాంతులు చేసుకోవడంతో గమనించిన కుటుంబీకులు జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ఈనెల 7వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకురాగా చికిత్స పొందుతూ 9వ తేదీ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి కల్లెం సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వినయ్ కుమార్ సోమవారం తెలిపారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా పాల్గొన్న జిల్లా సిపిఎం కార్యదర్శి చంద్రశేఖర్

**సూర్య కామారెడ్డి**



ప్రజా సంఘాల మహాధర్నాలో పాల్గొన్న కామారెడ్డి ప్రజా సంఘాల జిల్లా నాయకులు బిజెపి ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వానికి బడ్జెట్లో నిధులు కేటాయించ క పోవడాని నిరసిస్తూ ఈ రోజు హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మహా ధర్నాలో రాష్ట్ర నలుమూలల నుండి కార్మికులు కర్చుకులు రైతులు పాల్గొని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ బడా బాబులకు తప్ప పేదలకు కాదని నిరసన వ్యక్తం చేశారు. ఈ ధర్నాలో కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం గారు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ జాన్ వెస్లీ ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ మహా ధర్నాకు కామారెడ్డి సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మొతిరం నాయక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వెంకట్ గౌడ్‌తో పాటు జిల్లా నుండి సుమారు 100 మంది పాల్గొన్నారు.

## తెలంగాణ తిరుమల తిరుపతిని దర్శించుకున్న ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు

**సూర్య, బీర్కూర్**



బీర్కూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో వెలిసినటువంటి తెలంగాణ తిరుమల తిరుపతిని సోమవారం రోజు పుట్టినరోజు సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ సలహాదారులు బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పోచారంకు పూజారులు ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అభిమానులు కార్యకర్తలు తన పుట్టినరోజు వేడుకలను ఆలయ ప్రాంగణములో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీర్కూరు పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీలు రఘు, విజయ ప్రకాష్, నాయకులు మద్దినేని నాగేశ్వర రావు, శశికాంత్, లాయక్, అరీఫ్,కోరిమే రఘు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ పెద్ద పోచమ్మ, నల్ల పోచమ్మల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం

**సూర్య రెంజల్**



గ్రామ దేవతలైనటువంటి శ్రీశ్రీశ్రీ పెద్ద పోచమ్మ మరియు నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సోమవారం రెంజల్ మండలంలోని సాటపూర్ గ్రామంలో గత మూడు రోజుల నుండి అమ్మవారి విగ్రహాలకు జల, ధాన్య, పుష్ప, ఫల కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కార్యక్రమాలను నిర్వహించారు. హనుమాన్ ఆలయంలో నవగ్రహాల విగ్రహ ప్రతిష్టాపనను చేపట్టారు. అమ్మవారి విగ్రహాలను యంత్రలను సమర్పించి, విగ్రహమూర్తులను ప్రతిష్టాపనను పండితులు ప్రాణార్పణను చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో యజ్ఞ హోమాన్ని నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాధారణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కంఠం గంగారం, ఉపాధ్యక్షులు నాగేష్, డైరెక్టర్ సాయిలు, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ నందకిషోర్, గంగాధర్ గౌడ్, లచ్చువార్ నితిన్, సాయిలు,గోపికృష్ణ,బాలకృష్ణ, సంతోష్, ప్రేమ్ కుమార్, మధు, సురేష్, భూమయ్య, అనిల్, రవి, శ్రీనివాస్, మహిళలు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ

**సూర్య మోర్తాడ్**



మండల కేంద్రంలోని ఉర్దూ పాఠశాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్, పెన్సిళ్లను సోమవారం క్లబ్ తరపున పంపిణీ చేశారు. అనంతరం క్లబ్ అధ్యక్షులు గోపిడి సత్యనారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ పెట్టి మంచిగా చదువుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి ఇటు పాఠశాలకు, అటు గ్రామానికి గౌరవం దక్కేలా కష్టపడి ర్యాంకులు సాధించాలని సూచించారు. అదేవిధంగా ఉర్దూ పాఠశాలకు ఎలాంటి మౌలిక వసతుల విషయంలో సహాయ సహకారాలు అందించడానికి ఎప్పుడు క్లబ్ సిద్ధంగా ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పబ్బ సంజీవ్, ప్రోగ్రాం చైర్మన్ వాంకారి శ్రీనివాస్, క్లబ్ సభ్యులు కొప్పుల రాజశేఖర్, హజారి శ్రీధర్ తోపాటు మైనారిటీ పెద్దలు నసీర్, మజీద్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ ఎంఏ వహీద్, వహీద్ ఖురేషి, డాక్టర్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ రీజనల్ ఛైర్మన్‌గా సతీష్

**సూర్య బోధన్**



నిజామాబాద్ జిల్లా బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రిలో నేత్ర రీజన్ కాన్ఫరెన్స్ రీజినల్ మీటింగ్ ఘనంగా జరిపారు. రీజినల్ చైర్మన్‌గా సతీష్ ఏకైకంగా ఎన్నికయ్యారు. రీజినల్ మీటింగ్లో సుమారు 14 క్లబ్బులు సతీష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ సంవత్స రంలో జరిగిన సేవా కార్యక్రమాల గురించి, సామాజిక సేవలు చేసిన వారికి ఈ యొక్క రీజినల్ మీటింగ్లో అవార్డు అందించారు. దాదాపు 500 మందికి కడలి కిషోర్, లయన్ బసవేశ్వర రావు చేతుల మీదగా బహుమ తులను అందజేశారు. లయన్స్ కంటి ఆసుపత్రిని ఇంత అద్భుతంగా నడిపిస్తున్నందుకు బోధన్ లయన్స్ క్లబ్ లక్ష్మీ బసవేశ్వర రావును లయన్స్ క్లబ్ సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు,సూర్యనారాయణ,ఆదినారాయణ,బాల్ గంగాధర్,చక్ర వర్తి, సల్మాన్ రాజ్,విష్ణువర్ధన్,రంగారావు,లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య- బిక్కనూర్**



మండలంలోని తిప్పాపూర్ గ్రామ మున్నూరు కాపు సంఘ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ సంఘ అధ్యక్షునిగా మందా చిన్న చంద్రం, ఉపాధ్యక్షుడిగా తాటిపల్లి మహేందర్, కార్యదర్శిగా మంద కుమార్, సహాయ కోశాధికారిగా మంద ప్రవీణ్, సలహాదారులుగా నాగరాజు, రాజయ్య, నర్సింలు, సిద్ధి రాములు, రమేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘ అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని గ్రామ మున్నూరు కాపు సంఘ సభ్యులు అభినందించారు.

## ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కేలండర్ ఆవిష్కరించిన డి. ఎఫ్. ఓ

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి జిల్లా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అల్లావుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం రోజున జిల్లా అటవీ అధికారి బొగ నిఖిత I.F.S. ద్వారా నూతన కేలండర్ 2025 ఆవిష్కరించడం జరిగింది. అనంతరం జి.జి.హెచ్ హాస్పిటల్ సూపర్డెంట్ ఫరీదా మేడమ్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అరుణ్, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ కోశాధికారి రాజేందర్, ఉపాధ్యక్షులు అంజయ్య,మునీర్, ఇక్రమ్, నవీన్, దత్తు, ఆనంద్ తదితర జేఏసీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ స్టేషన్లో ద్విచక్ర వాహనాల వేలం పాట

**సూర్య మోర్తాడ్**

మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్లో రెండు ద్విచక్ర వాహణలకు వేలంపాట నిర్వహిస్తున్నట్లు స్టేషన్ ఇన్స్పెక్టర్ గుండప్ప సోమవారం ప్రకటనలో తెలిపారు. వివరాల్లోకి వెళితే ఈ నెల 12 న బుధవారం ఉదయం 11 గంటలకు వేలంపాట ప్రారంభం అవుతోందని తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు కేవలం 25 రూపాయలు ఫీజు చెల్లించి వేలంపాటలో పాల్గొన వచ్చునని ప్రకటనలో తెలియజేశారు. ఫీజు చెల్లించిన వారు మాత్రమే వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. వేలంపాటలో దక్కించుకున్న వాహణన్ని మరియు సంబంధిత వాహణ పత్రాలను తీసుకెళ్లవచ్చునని ప్రకటనలో స్టేషన్ ఇన్స్పెక్టర్ గుండప్ప స్పష్టం చేశారు.

## ప్రాణ ప్రతిష్ట చేసిన శ్రీ మంగళ గౌరీ సమేత మరకత మహా శివ లింగేశ్వర దేవాలయం

**- పాల్గొన్న కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ప్రత్యేక పూజలు చేసి ఆలయ దర్శనం ప్రారంభం**

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి పట్టణంలోని స్థానిక దేవనపల్లి లోగల గాయత్రి నగర్ పూరాతన గౌరీ శంకరాలయం స్థానంలో నూతనంగా శ్రీ మంగళ గౌరీ సమేత మరకత మహా లింగేశ్వర స్వామి దేవాలయం నిర్మించారు. గత గత కొన్ని సంవత్సరాలుగా ఆలయ నిర్మాణం అంచలంచలుగా స్థానికులు అభివృద్ధి కొరకు విరాళాలు సేకరించి ఆలయ అభివృద్ధి కొరకు పాటుపడారు ఎన్నో రోజులుగా ప్రారంభించాలని ఆలోచనలు ఉన్నప్పటికీ బ్రహ్మ ముహూర్తం కావాలనే ఉద్దేశంతో స్థానిక ఆలయ కమిటీ సభ్యులు వేద పండితులను సమాలోచనలు చేసి గత మూడు రోజుల నుంచి మహాయాగాలు యజ్ఞాలు నిర్వహించి ఆదివారం నాడు స్వయంభులింగ ప్రతిష్టాపన కార్యక్రమం వేద పండితులైనటువంటి పండితులచే ప్రత్యేక పూజలతో శివలింగాన్ని ప్రతిష్టించారు ఈ సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులుగా కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మొట్టమొదటిసారిగా ప్రత్యేక అభిషేకం చేసి ఆలయ దర్శనం చేసుకుని అనంతరం భక్తుల కొంగుబంగారమైన శ్రీ మంగళ గౌరీ సమేత మరకత మహా లింగేశ్వర స్వామి దర్శనాన్ని భక్తులు స్వామివారిని తిలకించి ప్రత్యేక పూజలు ఓడిబియాలు స్వామివారికి అర్పించి భారీ ఎత్తున భక్తుల జన సందోహాల మధ్య ఆలయం ప్రారంభించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు కిరణ్ కుమార్ తెలిపారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆలయ అభివృద్ధి కొరకు ప్రత్యేక కార్యచరణ రూపొందించాలని ఆలయ



కమిటీని ఆదేశించారు అనంతరం వేద పండితులచే భక్తులకు ఉపదేశాలు చేశారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు భక్తులు స్వీకరించి పెద్ద ఎత్తున ఆనందం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద ఆలయము ప్రారంభించుకున్న సందర్భంగా అక్కడున్న స్థానికులు ఆనందోత్స వాలా మధ్య డప్పు వాయిద్యాల మధ్యలో ఈ కార్యక్రమం జరిగిందని అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో స్థానిక భక్తుల తో పాటు కామారెడ్డికి చెందిన భక్తులు కూడా భారీ సంఖ్యలో హాజరయ్యారు వారందరికీ వేద పండితుల ఆశీర్వాదాలు అందించారు.

## కాలువలో గల్లంతైన వ్యక్తి మృతదేహం లభ్యం

**సూర్య బాల్కొండ**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వరద కాలువలో ఆదివారం గల్లంతైన వీర్ సింగ్ (36) మృతదేహం సోమవారం లభ్యమైందని బాల్కొండ పోలీసులు తెలిపారు. ఛత్తీస్ ఘడ్ రాష్టానికి చెందిన వీర్ సింగ్ బస్సాపూర్ లో తాపీ మేస్త్రిగా పని చేస్తున్నాడు.ఆదివారం సాయంత్రం షార్ట్ కట్ లో బస్సాపూర్ వెళ్లే క్రమంలో లక్ష్మీ కాలువ సైడ్ గ్రిల్ వాల్ నుంచి నడుచుకుంటూ వెళుతుండగా ప్రమాదశత్తు కాలుజారి ఎస్సారెస్పీ వరద కాలువలో పడిపోయాడు.స్థానికుల సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వరద కాలువకు నీటిని నిలిపి, గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం జారిపడ్డ కొద్ధి దూరంలో నీటిపై తేలడంతో మృతదేహాన్ని బయటికి తీసి పోస్టుమార్టం నిమిత్తం అర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని సోదరుడు బిద్ మాన్ సింగ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఠాకూర్ సింగ్ తెలిపారు.



## మొదటి ప్రాధాన్య ఓటు బిజెపికే వేసి గెలిపించాలి

**- ఎల్లారెడ్డి నియోజకవర్గ మహిళ ఇన్చార్జ్ హేమారెడ్డి ముమ్మర ప్రచారం**

**సూర్య ఎల్లారెడ్డి**

(ఉమ్మడి) కరీంనగర్ - అదిలాబాద్ - మెదక్ - (ఉమ్మడి)నిజామాబాద్ పట్టభద్రుల అభ్యర్థి డా,,చిన్న మైల్ అంజిరెడ్డి గెలుపు కోసం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో గల 5 వార్డ్ గండిమాసానిపేట్ లో ఎమ్మెల్సీ ఓటర్లును లను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును బిజెపి అభ్యర్థులకే ఓటు వేసి గెలిపించాలని కోరారు ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ ఎన్నికల ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి హేమారెడ్డి తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రి బాలకిషన్ మండల అధ్యక్షులు నర్సింలు , జనరల్ సెక్రెటరీ నరేష్ , పట్టణ అధ్యక్షులు రాజేష్ మాజీ సర్పంచ్ దేవేందర్ , మాజీ ఎంపీపీ నక్క గంగాధర్ ,ఎల్లారెడ్డి పట్టణ మహిళా మోర్చ అధ్యక్షురాలు సుజాత శ్రీనివాస్ , బీజేవైఎం పట్టణ అధ్యక్షులు శంకర్ పట్టణ మాజీ అధ్యక్షులు కుశలకంటి సతీష్ , ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు పండరి , ఐటీ సెల్ గజానంద్ , సీనియర్ నాయకులు మర్రి బాలయ్య , కాశీనాథ్ , యాదగిరి , శివ, రమేష్ గణేష్ గిరిజన మోర్చా మండల ప్రధాన కార్యదర్శి నరేష్ బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## అపురూప శ్రీవారిని దర్శించుకున్న త్రిపుర గవర్నర్

**సూర్య మాక్లూర్**



అపురూప శ్రీ వేంకటేశ్వర స్వామిని త్రిపుర గవర్నర్ ఎన్.ఇంద్రసేనా రెడ్డీ సోమవారం దర్శించుకున్నారు.ముందుగా పోలీసుల గౌరవ వందనన్ని స్వీకరించారు.ఆలయ అర్చకులు ఆయనకు ఘన స్వాగతం పలికారు .స్వామి వారి దర్శన అనంతరం అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆయన వెంబడి ఆర్మూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ,జాతీయ పసుపు బోర్డు అధ్యక్షుడు పల్లే గంగారెడ్డి,బీజేపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి,జిల్లా మాజీ అధ్యక్షుడు పెద్దోళ్ల గంగారెడ్డి,మండల అధ్యక్షురాలు మదారి మమత,ఆలయ చైర్మెన్ అమృతలత,ప్రభ దేవి,బీజేపి నాయకులు సంతోష్,గంగారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



## రామేశ్వర్ పల్లిలో సినిమా షూటింగ్ సందడి

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని రామేశ్వర్ పల్లి గ్రామంతో పాటు గ్రామ శివారులో సోమవారం సినిమా షూటింగ్ సందడి మొదలైంది. ఐపిఎం ప్రొడక్షన్ బ్యానర్ పై భాను శంకర్ దర్శకత్వంలో రవికుమార్ నిర్మాతగా వ్యవహరిస్తున్న నూతన సినిమా షూటింగ్ రామేశ్వర్ పల్లి శివారు ప్రాంతాలలో మొదలుపెట్టారు. కాగా సినిమా షూటింగ్ చిత్రీకరిస్తున్నందున గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని దర్శక నిర్మాతలు కోరారు. సినిమా షూటింగ్ ప్రారంభ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ మాజీ అధ్యక్షుడు తక్కల్ల నర్సారెడ్డి, పైతరి స్వామీలు దర్శక నిర్మాతలను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారు ప్రాంతంలో సినిమా షూటింగులు జరుపుకోవడం అభినందనీయమన్నారు

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు గెలుపు ఖాయం

**సూర్య- బిక్కనూర్**

ఈనెల 27వ తేదీన గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి బలపరిచిన అభ్యర్థులు అంజిరెడ్డి, కొమురయ్య విజయం సాధించడం ఖాయమని మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులకు ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్, ఉపాధ్యాయుడు బిజెపి అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తారని ఆశాభవం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్ ను ఓటర్లకు వివరించాలని ఈ సందర్భంగా నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిగారి రమేష్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, బసవ రెడ్డి, జైపాల్ రెడ్డి, యాదగిరి గౌడ్, సిద్దు, బాల్ లింగం, ఏక్ నాథ్, తిరుమలేష్ మండలంలోని అన్ని గ్రామాల పార్టీ అధ్యక్షులు, అన్ని మోర్చాల అధ్యక్షులు పాల్గొన్నారు.



## బాగేపల్లిలో ఆలయ ప్రథమ వార్షికోత్సవం

**సూర్య రెంజల్**



మండలంలోని బాగేపల్లి గ్రామంలో గల అభిష్ట సీతారామచంద్ర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాన్ని అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహి ంచారు. గ్రామంలో ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా గత ఆదివారం నుండి ఆలయంలో సీతారామచంద్ర స్వామి మరియు హనుమాన్ ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య అభిషేకాలు, అలంకరణలు, పూజలు, నైవేద్యాలు సమర్పించి ఘనంగా నిర్వహించారు. సోమవారం అభిష్ట సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని కన్నుల పండగ ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని, భక్తులకు అన్న ప్రసాదరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేద పండితులు కిరణ్ కుమార్, ఆలయ కమిటీ నిర్వాకులు గోపాల్, సాయ గౌడ్, వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ పాముల సాయిలు, గ్రామ పెద్దలు, మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గంగమ్మ గుడి విగ్రహ ప్రతిష్టపాన కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామం లోని గంగమ్మ గుడిలో విగ్రహాన్ని ప్రతి ష్టపాన కార్యక్రమంలో ఆహ్వానం మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్రాం రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆదివారం హాజరయ్యారు.వీరితో పాటు మాజీ జెడ్పిటిసి సామెల్, తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, గాంధారి మండల యువ నాయకులు సర్దార్ సింగ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జక్కిష్టయ్య, బెస్త నారాయణ, బెస్త కాశీరాం, బెస్త చిన్నమ్మయ్య, బెస్త హనుమాన్లు, బెస్త కాశీరాం, చిలక నర్సింలు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహన్ రెడ్డి, బెస్త పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## జంతర్‌మంతర్ వద్ద వికలాంగుల ధర్నా

**సూర్య బోధన్**

దేశ రాజధాని కొత్త ఢల్లీలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్‌పిఆర్‌డి కేంద్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నాకు దేశవ్యాప్తంగా ఉన్నటువంటి రాజకీయ పార్టీల ఎంపీలు వచ్చి మద్దతు తెలిపారు. సిపిఐఎం పార్టీ ఎంపీలు సిపిఐ ఎంపీలు డిఎంకె పార్టీ ఎంపీలు ఎన్సిపి పార్టీ ఎంపీలు మమతా బెనర్జీ, కాంగ్రెస్ పార్టీ ఎంపీలు ముస్లిం లీగ్ పార్టీ ఎంపీలు తదితర పార్టీల ఎంపీలు వచ్చి మద్దతు ఇచ్చారు. కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా నుంచి వికలాంగులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సహాయ కార్యదర్శి యేశాల గంగాధర్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం సబ్కా వికాస్ సబ్కా సాథ్ అనే నినాదంతో మూడుసార్లు అధికారంలోకి వచ్చినప్పటికీ దేశంలో ఉన్నటువంటి వికలాంగుల పట్ల వివక్షత చూపుతూ చిన్న చూపుతో నెలకు మూడు వేలు మాత్రమే పెన్షన్ ఇస్తూ పెద్దపెద్ద మాటలు చెబుతూ ప్రధానమంత్రి దేశాలు తిరుగుతున్నారు, కానీ దేశంలో ఉన్నటువంటి వికలాంగుల సమస్యలు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ పేదల్కెనటువంటి వీరి సమస్యల పట్ల సరైన దశ దిశలో పనిచేయటం లేదన్నారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి మూడు వేల స్థానంలో నెలకు 5 వేల పెన్షన్ ఇవ్వాలని, ప్రతి వికలాంగుడికి సంవత్సరానికి 200 ఉపాధి హామీ పని దినాలు కల్పించాలని, పట్టణాలలో కూడా ఉపాధి హామీ పనిని కల్పించాలన్నారు. ప్రతి వికలాంగుడికి అంత్యోదయ కార్డు ద్వారా నెలకు 35 కిలోల బియ్యాన్ని ఇవ్వాలని, ప్రతి వికలాంగుడు ఇల్లు నిర్మించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. తదితర సమస్యలు పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంపల శంకర్, జిల్లా కోశాధికారి రామ్ పటేల్, జిల్లా నాయకులు నాగనాథ్ పటేల్, సాయిలు, సాయినాథ్, చింటూ, ఎల్లయ్య, జగన్, రాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

